www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 244 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 23 ఆదివారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 244 | Rangareddy | Editor : Yela.Purushotham | 23 Sunday,November,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# నగరనిజం
# జిల్లా అనుబంధం

## కార్మికుల పట్ల మోడీ నిరంకుశ వైఖరి నశించాలి
## బి.శివ వర్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



నాగర్ కర్నూల్ జిల్లా, నవంబర్ 22 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం): కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో జీవో కాపీలను దగ్ధం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివ వర్మ మాట్లాడుతూ..... కార్పొరేట్లకు ఊడిగం చేసేలా లేబర్ కోడ్స్ ఉన్నాయని వాటిని వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు ప్రతిపక్షాల మాట ఏమాత్రం వినకుండా దుర్మార్గమైన చట్టాలను తీసుకురావడం కార్మిక వర్గం పట్ల మోడీ నిరంకుశ వైఖరి ఆలంబిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు ఆందోళనలు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిపి ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహజ్వాలలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చింది.బీహార్‌లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైంది. దానిలో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తక్షణం ఈ కోడ్‌లు అమల్లోకి వస్తాయని ప్రకటించింది.వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రత,ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020)లు ఇక అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కార్మిక సంఘాలు,కార్మికరంగ నిపుణులు,ప్రతిపక్ష పార్టీలు పౌరసమాజం,ప్రజాసంఘాలు ఈ కోడు లను తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికులు సమ్మె హక్కుతోపాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రమశక్తిని అందించడం,ఫలితంగా వారు మరిన్ని ఆర్థిక లాభాలను గడించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని జాతీయ కార్మిక సంఘాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఈ కోడ్‌ల అమలు వల్ల కార్మికుల పని గంటలు పెరుగుతాయి. అసంఘటిత రంగ కార్మికులకు చట్టపరిధిలో లభించే హక్కులు హరించబడతాయి.అలాగే లేబర్ కోడ్‌లలో 'వేతనాలు' అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. బోనస్, ఇంటి అద్దె అలవెన్స్,రవాణా భత్యం, కమిషన్ మొదలైన ప్రయోజనాలను వేతనాల నిర్వచనం నుంచి మినహాయించారు. దానితోపాటు మొత్తం వేతనంలో ఈ మినహాయింపులు 50 శాతం దాట రాదని షరతు విధించారు గ్రాట్యుటీ, రిట్రెంచ్‌మెంట్ పరిహారాన్ని దీనిలో చేర్చలేదు
సంపద పంపిణీ చేయకుండా ఆర్థిక వృద్ధిపై దృష్టి సారిస్తే నిరుద్యోగం పెరుగుతుందనే వాస్తవాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు ఫలితంగా పారిశ్రామిక వర్గాలు, కార్పొరేట్లు శ్రమశక్తిని యథేచ్ఛగా దోచుకొనేందుకు మార్గం సుగమం చేసినట్టు అవుతోంది ఆయన అన్నారు
సామాజిక భద్రత లేదుఅసంఘటితరంగ కార్మికులకు గిగ్ వర్కర్లు, డెలివరీ బాయ్స్ ఆటో డ్రైవర్లు మొదలైన కార్మికులు తమ ఆర్థిక ప్రయోజనాలను కోల్పోతారు ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల ద్వారా కార్మికులకు లభిస్తున్న రక్షణ హక్కులు, కేంద్రం అమల్లోకి తెచ్చిన లేబర్ కోడ్‌లతో హరించుకుపోతాయి ఉద్యోగ భద్రత కరువవుతుంది. కార్మికులు సమ్మె చేయాలంటే 60 రోజుల ముందుగా నోటీసు ఇవ్వాలిమహిళలు, అసంఘటిత రంగంలో పని చేసే కార్మికుల నిర్దిష్ట అవసరాలను పట్టించుకునే క్లాజులు ఏవీ లేబర్ కోడ్‌లలో లేవు. చిన్న చిన్న సంస్థలలో పని చేసే వారికి సంబంధించి ప్రత్యేకంగా ఎలాంటి రక్షణ చర్యల్ని సిఫార్సు చేయలేదు. పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న లింగ వివక్ష,అసమానతలను నివారించేందుకు లేబర్ కోడ్‌లలో ఎలాంటి చర్యలు లేవు. అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు ప్రసూతి ప్రయోజనాలు అందే పరిస్థితులు లేవు. ఇ-రిజిస్ట్రేషన్, ఆధార్‌తో ముడిపడిన ప్రయోజనాలు డిజిటల్ పరిజ్ఞానం లేని కార్మికులకు ప్రతిబంధకంగా మారతాయి ఇలాంటి దుర్మార్గమైన చట్టాలు తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్మిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నదని ఆయన అన్నారు 1885 చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు పెంచి కార్పొరేట్లకు బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే విధంగా ఈ చట్టాలను రూపొందించారని ఆయన తీవ్రంగా విమర్శించారు.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని ఆయన సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జే వెంకటరమణ, ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం, అమాలి యూనియన్ నాయకులు శివశంకర్, సిఐటియు రాము, కిట్టయ్య, నరసింహ, సామి, బాలకృష్ణ, రాజు, రామకృష్ణ, బాలరాజు, వెంకటేష్, బాలస్వామి, బంగారయ్యలి తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి సామర్థ్యం, నైపుణ్యాభివృద్ధితోనే ఉన్నత ఉద్యోగాలు

- శ్రీ చైతన్య టెక్నికల్ క్యాంపస్ చైర్మన్ కరుణాకర్ రెడ్డి
- టెక్నికల్ క్యాంపస్ లో ప్లేస్ మెంట్ డ్రైవ్ విజయవంతం
- ఉత్సాహంగా పాల్గొన్న వందలాది మంది విద్యార్థులు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 ( నగరనిజం ) : వృత్తి సామర్థ్యం, నైపుణ్యాభివృద్ధితోనే ఉన్నత ఉద్యోగాలు లభిస్తాయని శ్రీచైతన్య టెక్నికల్ క్యాంపస్ చైర్మన్ కరుణాకర్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడలోని శ్రీ చైతన్య టెక్నికల్ క్యాంపస్ (ఎస్ సీటీసీ) లో శనివారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించారు. "10000 డీకోడర్స్" సంస్థ ప్రతినిధులు కళాశాలను సందర్శించి, బీ.టెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం నియామక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ ఏ కరుణాకర రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఉత్తమ కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరంగా తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం, పోటీ పరీక్షలకు తగిన విధంగా సిద్ధం కావడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని సూచించారు. కళాశాల డీన్ డా.ఆర్ యాదగిరి రావు, డైరెక్టర్ డా.ఎంఏ అజీమ్ పెర్వేజ్, శ్రీవెను, శ్రావణిలు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకుంటేనే పోటీ ప్రపంచంలో విజయాలు సాధించగలరని పేర్కొన్నారు. ప్రస్తుతం లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, సాంకేతిక ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రభాలిక విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రెజ్యూమ్‌ను సమగ్రమైన విధంగా సిద్ధం చేసుకోవడం, నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం చాలా అవసరమని, ఇది ప్రారంభం మాత్రమేనని, మునుముందు ఇంకా ఎన్నో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు ఆమె అభినందనలు తెలిపారు. విభిన్న ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పేదింటి వధువుకు లక్ష్మి ఫౌండేషన్ ఆర్థిక చేయుత



- లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి కనకయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో

గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్, 22,(నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు చెందిన గుజ్జ లావణ్య కూతురు పెళ్లికి క్వింటలు బియ్యం అందజేసిన లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ తాజా మాజీ కౌన్సిలర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్కంటి కనకయ్య ముదిరాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, ఇక ముందు కూడా నిరుపేదలకు సేవ చేయడంలో ముందు ఉంటానని ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం వలన ఎంతో తృప్తిని ఇస్తుందని ఇది మనం చేసుకున్న పూర్వజన్మ సుకృతమని, దీనిని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకొని సామాజిక సేవ చేయడంలో ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా గుజ్జ లావణ్య వారి కుటుంబం తరపున లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ కనకయ్య ముదిరాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, 3వ వార్డు యూత్ అధ్యక్షులు కాటుక కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను భారీ గజమాలతో సన్మానించిన కొత్వాల్ గూడ కాంగ్రెస్ నేతలు

- ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్





రాజేంద్రనగర్,నవంబర్ 22(నగరనిజం ప్రతినిధి):కొత్వాల్ గూడ రోడ్డు కష్టాలకు చెక్ పెడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతల బృందం భారీ గజమాలతో ఎమ్మెల్యేలు సన్మానించింది. రోడ్డు కష్టాలను తీర్చినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు కు వారు కృతజ్ఞతలు చెప్పారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ - ఎయిర్పోర్ట్ కాలనీ మధ్యన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా గుంతల మయం అయింది. ఈ నేపథ్యంలో 1.95 కోట్ల నిధులతో తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భూమి పూజ చేయడంతో కొత్వాల్ గూడ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్ భారీ గజమాలను తెచ్చి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. రోడ్డు కష్టాలను తీర్చినందుకు ప్రసన్న లింగం యాదవ్ తో పాటు హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గంధం రవీందర్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు శేఖర్ గుప్తా, గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు కు కృతజ్ఞతలు చెప్పారు.

- ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన యూత్ కాంగ్రెస్ నేత పూర్ణచంద్ర ముదిరాజ్

కొత్వాల్ గూడ రోడ్డు కష్టాలను తీర్చినందుకు శంషాబాద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు పూర్ణచంద్ర ముదిరాజ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రోడ్డు గుంతలమయం కావడంతో రాకపోకలు సాగించడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డామని పూర్ణచంద్ర ముదిరాజ్ వాపోయారు. తమ విజ్ఞప్తికి స్పందించి 1.95 కోట్ల నిధులతో గ్రామానికి బీటీ రోడ్డు నిర్మిస్తుండడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప భక్తుల సన్నిదానం అభివృద్ధికి 51వేలు విరాళం

- యాలాల జైపాల్ రెడ్డి , యాలాల విజయభాస్కర్ రెడ్డి



మొయినాబాద్,నవంబర్ 22 (నగర నిజం):అయ్యప్ప భక్తుల సన్నిదానం అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి దాతలు స్వచ్చంధంగా ముందుకొచ్చి విరాళాలు ప్రకటించారు.మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామంలో మల్లిఖార్జున స్వామి ఆలయం ఆవరణంలో అయ్యప్ప భక్తులు ఏర్పాటు చేసుకున్న సన్నిధానం అభివృద్ధికి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు యాలాల జైపాల్రెడ్డి, యాలాల విజయభాస్కర్రెడ్డిలు కలిసి సన్నిదాన అభివృద్ధికి రూ.51 వేలు విరాళం అందించారు. అయ్యప్ప భక్తులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగు దొడ్లు లేకపోవడంతో భహిర్భూమికి వెళ్లడంతో కొన్ని ఇబ్బందులు పడుతుండగా దాతలు ఇచ్చిన విరాళంతో మరుగు దొడ్లు నిర్మించుకోవడానికి అప్పయ్య భక్తులు ప్రణాళికలు తయారు చేసుకున్నారు.అయ్యప్ప భక్తులు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకుని విరాళం ఇవ్వడానికి దాతలు స్వచ్చంధంగా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని, వారికి అయ్యప్ప స్వామి కృషి ఎల్లవేళలు ఉండాలని అయ్యప్ప భక్తులు స్వామి వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అవుసుల భాస్కరాచారి, రవీందర్రెడ్డి, నిర్దుల మహేందర్రెడ్డి, కే నర్సింగ్రావు, శంకర్మల్లేష్, ఎండీ మైబూబ్, రామగల్ల ప్రవీణ్కుమార్, జి మధుకర్రెడ్డి, ఎన్ నర్సింగ్రావు.గాండ్ల సంతోష్కుమార్, విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వర్యంలో 28వ రోజు నిత్యాఅన్నదానం

## అన్నదాత ప్రభులు ,పడిపూజ, హైందవి కర్నాటి, దీపిక యుగేందర్, శ్రీ రేఖ కాత్యాయని, కుటుంబ సభ్యులు





మన్సూరాబాద్ ,నవంబర్ 22, (నగరనిజం) : మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి,సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# శ్రీ అయ్యప్ప టూర్స్ ఆధ్వర్యంలో యాత్రకు ఏర్పాట్లు

యాత్ర బయలుదేరే స్థలం : శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, మనసురాబాద్, ఎల్‌బీ నగర్, హైదరాబాద్.

**వివరాలు నమోదు కోసం**

**ఫోన్ నెంబర్స్: 80196 95959, 79957 92539, 91824 05353**

శ్రీ అయ్యప్ప స్వామి భక్తుల కోసం శ్రీ అయ్యప్ప టూర్స్ ఆధ్వర్యంలో గురు స్వామి కె.సత్యప్రియ నేతృత్వంలో ప్రత్యేక యాత్రను నిర్వహిస్తున్నారు. ఈ యాత్ర 2025 డిసెంబర్ 1, 10, 18, 29 తేదీలతో పాటు 2026 జనవరి 6న తేదీల్లో బయలుదేరుతారు.ఈ యాత్రలో భక్తులు గొకర్ణ, ఇరుగంజి, మురుగేశ్వర్, కొల్లూరు, ఉడిపి, శృంగేరి,హరినాడ్, ధర్మ స్థలి, కుక్కి, గురువాయూర్, ఏరిమేలి, పంభ, సన్నిధానం, మదురై, శ్రీరంగం, అరుణాచలం, కంచి,తిరుపతి, శ్రీశైలం,హైదరాబాద్ ప్రాంతాలను దర్శించనున్నారు. శ్రీ అయ్యప్ప టూర్స్,శ్రీ అయ్యప్ప పూజ స్టోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ యాత్రకు సంబంధించి వివరాలు నమోదు కోసం **ఫోన్ నెంబర్: 80196 95959, 79957 92539, 91824 05353** నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు గురు స్వామి జి.పాలచంద్రారావు తెలిపారు.యాత్రికుల సౌకర్యార్థం వసతి, భోజనం, దర్శన ఏర్పాట్లు సమగ్రంగా చేయబడ్డాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# జీవోలతో బీసీల గొంతుకోసిన కాంగ్రెస్ 42% బీసీ రిజర్వేషన్ల సాధన సమితి




మొయినాబాద్(హైదరాబాద్). నవంబర్ 22(నగర నిజం):రెండు సంవత్సరాలుగా జీవోలు,ఆర్డినెన్స్, అసెంబ్లీ తీర్మానాల పేరుతో కాలయాపన చేసి చివరికి జీవోల పేరుతో మరోసారి బీసీల గొంతుకోసిన కాంగ్రెస్ ప్రభుత్వం%ౌ%చట్ట ప్రకారం కాకుండా పార్టీ ప్రకారమే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం విడ్డూరమన్నారు..చివరికి మరో జీవో 46పేరుతో జీవోను తీసి ఎన్నికలకు వెళ్లడం జీవోలతో బీసీలను వంచించడమే చట్టబద్ధత లేకుండా గ్రామ పంచాయతీలకు ఎన్నికలను జరపాలని పార్టీ పరంగా 42% బీసీలక కేటాయించి జరపాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసనగా ఈ రోజు "42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి " ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం గన్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ మేధావులు ఫోరం అధ్యక్షులు,మాజీ ఐఎఎస్ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ ,రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ ల తో కలసి మాట్లాడుతూ తక్షణమే కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ ప్రజాప్రతితులు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసి ఐక్య సంఘటనగా ఉద్యమిస్తామని బీసీలకు పిలుపునిచ్చారు బీసీలను బిక్షగాళ్ళు కాదని కాంగ్రెస్ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలని డిమాండ్ చేశార ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు రాష్ట్ర నాయకులు ఎస్ దుర్గయ్య గౌడ్,బోయ గోపి ,బైరుశేఖర్ గంగపుత్ర, అంబాల నారాయణ గౌడ్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, పాలకూరి అశోక్, అవ్వారు వేణు, చెన్న శ్రీకాంత్ నేత, దామోదర్ గౌడ్,ఎర్రమాదు వెంకన్న నేత, లింగేశ్ యాదవ్, మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.ం

# మత్స్యకారుల ఆవేదన: కేకు కోసి ప్రభుత్వానికి విజ్ఞప్తి

- ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్,22,(నగరనిజం): గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపాడు గ్రామంలోని ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా మత్స్యకారుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా చేప ఆకారంలో ఉన్న కేకును కట్ చేసి మత్స్యకారులను ప్రభుత్వాలు ఆదుకోవాలని మత్స్య సంపదను పెంచే చర్యలు చేపట్టాలని సంఘం సభ్యులు కోరారు. మల్లన్న సాగర్ లో ముంపున గురైన తమకు సాగర్ లో చేపలు పట్టే విషయంలో అధికారులు సహకరించాలని సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు మాత్రమే అధికారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతకింది కనకయ్య, శివలింగు కృష్ణ, సింగరమైన నాగరాజు, కొండ కింది యాదయ్య, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాలుగా జీవోలు,ఆర్డినెన్స్, అసెంబ్లీ తీర్మానాల పేరుతో కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



మొయినాబాద్(హైదరాబాద్), నవంబర్ 22(నగర నిజం):చట్టబద్ధత లేకుండా గ్రామ పంచాయతీలకు ఎన్నికలను జరపాలని పార్టీపరంగా 42%బీసీలక కేటాయించి జరపాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసనగా ఈ రోజు 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి "ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం గన్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ మేధావులు ఫోరం అధ్యక్షులు,మాజీ ఐఎఎస్ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ ,రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ ల తో కలసి మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా జీవోలు,ఆర్డినెన్స్, అసెంబ్లీ తీర్మానాల పేరుతో కాలయాపన చేసి చివరికి జీవోల పేరుతో మరోసారి బీసీల గొంతుకోసిన కాంగ్రెస్ ప్రభుత్వం చట్టంతో కాకుండా పార్టీతో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం విడ్డూరమన్నారు చివరికి మరో జీవో 46జీవో తో ఎన్నికలకు వెళ్లడం బీసీలను వంచించడమే తక్షణమే కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ ప్రజాప్రతితులు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసి ఐక్య సంఘటనగా ఉద్యమిస్తామని బీసీలకు పిలుపునిచ్చారు బీసీలను బిక్షగాళ్ళు కాదని కాంగ్రెస్ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు రాష్ట్ర నాయకులు ఎస్ దుర్గయ్య గౌడ్,బోయ గోపి ,బైరుశేఖర్ గంగపుత్ర, అంబాల నారాయణ గౌడ్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, పాలకూరి అశోక్, అవ్వారు వేణు, చెన్న శ్రీకాంత్ నేత, దామోదర్ గౌడ్,ఎర్రమాదు వెంకన్న నేత, లింగేశ్ యాదవ్, మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా

- సర్వే నెంబర్ 810.825. గల ప్రభుత్వ.భూమి కబ్జా జవహర్ నగర్





నగర నిజం, జవహర్ నగర్, నవంబర్ 22:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వెనుక ఉన్న సర్వే నెంబర్ 810. 825.ప్రభుత్వ భూమిపై భారీ స్థాయిలో కబ్జా జరుగుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ భూమిని కాగితాలపై లేఔట్లు వేస్తూ 80 గజాలు 100 గజాలుగా విభజించి అమాయక పేద ప్రజలకు అమ్ముతూ కోట్లు దండుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజలు చెబుతుండగా రెవిన్యూ అధికారులు ఈ జరుగుతున్న అక్రమాలపై కన్నెత్తి చూడకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. ఇంత పెద్ద స్థాయి మోసాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్టపరమైన చర్యలు వెంటనే ప్రారంభించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.ఇప్పటికైనా సర్వే నెంబర్ 810. 825.ప్రభుత్వ భూములను తిరిగి రాబట్టి రక్షణ చర్యలు తీసుకోవాలని రెవిన్యూ బోర్డు తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమాలు అధికారులకు లంచాలు ముట్టాయి అనిపించేలా ఉన్నప్పటికీ నిజాయితీ ఉన్న అధికారులైతే వెంటనే స్పందించి అక్రమాలను అడ్డుకోవాలని ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.ప్రజల సమస్యలపై స్పందించడం అధికారుల బాధ్యత అయితే ఇప్పటికీ చర్యలు లేకపోవడం ప్రజల్లో నిరాశకు గురిచేస్తోంది. రెవిన్యూ అధికారులు కనీసం ఇప్పుడు అయినా స్పందించాలని జవహర్ నగర్ ప్రజలు కోరుతున్నారు.

# నేడు ఫ్యూచర్ సిటికి సీఎం రేవంత్ రెడ్డి



- మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం,నవంబర్ 22, (నగరనిజం):నేడు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీలో పర్యటిస్తారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. వచ్చే నెలలో కందుకూరు మండలం బేగరికంచలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించనున్నారని తెలిపారు. అనంతరం ఫ్యూచర్ సిటిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షిస్తారన్నారు.ఈ కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఇంచార్జీ కేఎల్ఆర్ పిలుపునిచ్చారు.

# మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన నక్క రాములు గౌడ్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్,22,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని ఐఓసి ఆఫీస్ లో నిర్వహించిన మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో లో పాల్గొన్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్కరాములు గౌడ్. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొనగారి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరుణ్ కుమార్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ వికసిత భారతం

● సైన్స్ రచయిత - పర్యావరణ నిపుణులు - డాక్టర్ భారత రవీందర్



హైదరాబాద్ నవంబర్ 22 (నగరనిజం న్యూ స్) భారతదేశం ప్రపంచదేశాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం . మన దేశం వ్యవసాయం పరిశ్రమలు సాంకేతికత మరియు మౌళికసదుపాయాల రంగాలలో విశేషప్రగతి సాధిస్తోంది . వీటితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా మనదేశం అధిక ప్రాధాన్యం ఇస్తోంది . 2047 నాటికి భారతదేశం స్వాతంత్ర్యం పొంది 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా అన్ని రంగాలో సమగ్రమైన అభివృద్ధి చెంది వికసిత భారత్( డెవలప్ డ్ ఇండియా ) గా మారడం మన ప్రధాన జాతీయలక్ష్యం . ఇందుకు యువశక్తి నారిశక్తి పేదరికం రైతులు అను నాలుగు అంశాలు ప్రధాన స్తంభాలు . ప్రకృతిని కాపాడటం ప్రగతిని సాధించడం అనే రెండు దిశలను కలిపే భావనను వికసిత భారత్ అంటారు . భారతదేశాన్ని ప్రపంచంలో మొదటి మూడు అగ్ర ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలుపటం , సేవారంగం వ్యవసాయ రంగాలలో సమానపురోగతి సాధించడం , పేదరిక నిర్మూలన మహిళాసాధికారత గ్రామీణాభివృద్ధి డిజిటల్ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ స్పేస్ టెక్నాలజీ రోబోటిక్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రంగాలలో ప్రపంచ నాయకత్వం సాధించడం , మేక్ ఇన్ ఇండియా మరియు స్టార్టప్-ఇండియా ద్వార యువతకు ఆవిష్కరణలలో అవకాశం కల్పించడం, రోడ్లు రైల్వేలుమెట్రో నగరాలు గృహనిర్మాణం విమానాశ్రయాలు వంటి ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేయటం, నూతనవిద్యావిధానం-2020 ద్వార సృజనాత్మక ఆవిష్కరణాత్మక నైపుణ్యవంతమైన యువతను తయారుచేయడం , ఆరోగ్యభద్రత కల్పించడం , గ్రీన్ ఎనర్జి వినియోగం చెట్లపెంపు నీటిసంరక్షణ , గాలి కాలుష్యంనియంత్రణ , వాతావరణమార్పులకు ప్రతిస్పందించే పద్ధతులు అను అంశాలు వికసితభారత్ కు ప్రధానస్తంభాలుగా ఉన్నాయి . తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు అమలవుతున్న వనమహోత్సవం స్వచదనం-పచ్చదనం ఎకోటూరిజం పర్యావరణ నిధినిర్వహణ , గ్రీన్ స్కిల్స్ అవేర్ నెస్ ప్రోగ్రాం , శుద్ధసౌరశక్తి పథకం , క్లీన్ ఎయిర్ ఆక్షన్ ప్లాన్ , సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ బయోడైవర్సిటీ రిజిస్టర్ సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ పథకం , క్లైమేట్ చేంజ్ సెల్ , తెలంగాణ నెట్ జీరోమిషన్ గ్రీన్ బిల్డింగ్ పథకం లేక్ రీజునివేషన్ పథకాలు పర్యావరణ వికసిత భారత్ కు ఆలంబనగా ఉన్నాయి . అభివృద్ధి అంటే కేవలం కాంక్రీట్ భవనాలు పరిశ్రమలు కాదు స్వచ్ఛమైన గాలి పరిశుభ్రమైన నీరు పచ్చని ప్రకృతి జీవవైవిధ్య రక్షణ పునరుత్పత్తి శక్తి వినియోగం కూడా అందులో భాగమేనని , ఈ తాత్విక చింతనతోనే మనదేశం పర్యావరణ వికసితభారతం వైపు అడుగులు వేస్తోంది .

**● పచ్చనిపర్యావరణం దిశగా భారత్ :**

మనదేశానికి స్వాతంత్రం లభించి 2022 నాటికి 75 సంవత్సరాలు పూర్తి అయ్యింది . 2022 నుండి 2047 మధ్య కాలాన్ని కేంద్ర ప్రభుత్వం అమృత కాలంగా ప్రకటించింది . ఈ కాలంలో మనదేశం వికసిత భారత్ గా మారడానికి అనేక పథకాలు కార్యక్రమాలు సదస్సులనిర్వహణ ద్వార లక్ష్యసాధనలో దూసుకపోతోంది . తాజాగా నీతిఅయోగ్ అధ్వర్యంలో ఫిబ్రవరి 2025 న న్యూఢిల్లీలో 22 జూలై 2025 న గాంధీనగర్ లో 17 అక్టోబర్ 2025 న న్యూఢిల్లీలో వికసిత భారత్ పై జాతీయ సదస్సులు జరిగాయి . 19మార్చి 2025నన్యూఢిల్లిలో వాతావరణసంక్షోభంపై జరిగిన జాతీయసదస్సులో పర్యావరణఅంశాలపై నిర్మాణాత్మక చర్చ జరిగింది . స్వయం సంమృద్ధ దేశం వైపు దేశీయఉత్పత్తి పెంపు కోసం ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ , డిజిటల్ఇండియా మేక్ ఇన్ ఇండియా , ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన దేశం కోసం స్వచ్ఛ భారత్ అభియాన్ , ప్రతి ఇంటికి త్రాగునీరు నీటి వనరుల సంరక్షణ కోసం జలజీవన్ మిషన్, రవాణా విద్యుత్ వాణిజ్యం వంటి రంగాలను ఒకే ప్లాట్ ఫారం లో అనుసంధానించడం కోసం పియంగతిశక్తి , రైతుల ఆదాయంపెంపు పంటలరక్షణ నీటివినియోగ సామర్థ్యం పెంపుదల కోసం పియంకిసాన్ పసల్ భీమాయోజన , 2030 నాటికి మొత్తం విద్యుత్ లో 50 శాతం పునరుత్పత్తికి సౌర జల వాయు బయోమాస్ వంటి క్లీన్ ఎనర్జీ వనరుల ద్వార విద్యుత్ ఉత్పత్తి , వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి ఈ-మొబిలిటీ మిషన్ , ఎలక్ట్రికల్ కార్లు బస్సులు చార్జింగ్ స్టేషన్లకు ప్రోత్సహించేందుకు ఫేమ్ ఇండియా పథకం , 2022 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేధం అమలు లో భాగంగా ప్లాస్టిక్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్ లను నిర్వహిస్తోంది . 2070 నాటికి కార్బన్ ఉద్ఘారాలను తగ్గించడం కోసం నెట్ జీరో కార్బన్ఎమిషన్ సాధనకు కట్టుబడి ఉండటం , నగరాల్లో వాయు కాలుష్యం తగ్గింపుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాంలు పర్యావరణ అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి ,ఇంధన రంగంలో హరిత ఇంధన వినియోగంకై గ్రీన్ హైడ్రోజన్ మిషన్ , భూగర్భ జలాల రిచార్జింగ్ కోసం అటల్ భూజల్ యోజన , సాంప్రదాయ చెరువులు కుంటల పునరుద్ధరణ కోసం మిషన్ అమృత్ సరోవర్ , ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానల్ ల ఏర్పాటు కొరకు పియం సూర్యఘర్ , మరియు ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్ ఏర్పాటు , 2030 నాటికి 500 గిగా వాట్ల పునరుత్పాదక శక్తి లక్ష్యంగా నేషనల్ సోలార్ మిషన్ , పర్యావరణసేవల పలితాల నమోదుకు గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రాం , వ్యర్థాలను విద్యుత్ ఎరువుల రూపంలో ఉపయోగించేందుకు వ్యర్థాల నుండి శక్తి ( వెస్ట్ టుఎనర్జీ ) ప్రాజెక్టుల రూపకల్పన , పర్యావరణ స్నేహపూర్వక పట్టణాల అభివృద్ధి కోసం స్మార్ట్ సిటీస్ మిషన్ , హరితపరిశ్రమలకు ప్రోత్సాహకాలు పన్ను రాయితీలు పెట్టుబడులు పర్యావరణ అనుకూల సాంకేతికతల వినియోగం కోసం గ్రీన్ టెక్నాలజీ పథకం , దేశంలో అడవుల విస్తరణ పచ్చదనంపెంపుల కోసం గ్రీన్ ఇండియా మిషన్ , సేంద్రియవ్యవసాయం సహజవ్యవసాయ విధానాల ప్రోత్సాహం మరియు మట్టినాణ్యత పునరుద్ధరణకు సాయిల్ హెల్త్ కార్డ్ పథకం , రసాయనఎరువుల వినియోగం తగ్గింపు నిమిత్తం పియంప్రాణం పథకం , ప్రజలు యువత విద్యార్థులలో పర్యావరణ చైతన్యం పెంచడం పర్యావరణ అనుకూల జీవన విధానంను ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రపంచస్థాయి పర్యావరణప్రవర్తనా పరివర్తనోద్యమం మిషన్ లైఫ్ ( లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ )వంటి అంశాలు పర్యావరణ వికసిత భారత్ లక్ష్యసాధనకు మైలురాళ్ళుగా ఉన్నాయి . ఇటీవల న్యూఢిల్లిలో జరిగిన జి -20 దేశాల శిఖరాగ్ర సమావేశంలో భారత్ ఇచ్చిన వన్ఎర్త్ - వన్ ఫ్యామిలి -వన్ ఫ్యూచర్ నినాదం ప్రపంచ పర్యావరణ ఐక్యతకు మరియు ప్రజల భాగస్వామ్యానికి సంకేతంగా నిలుస్తున్నది . అవశ్యమైన ప్రజల భాగస్వామ్యం : వికసిత భారత్ అనేది కేవలం ప్రభుత్వ ప్రణాళిక కాదు , ఇది భారత ప్రజల సంయుక్త సంకల్పం . మన భవిష్యత్తు తరాల కోసం చేసిన వాగ్దానం . దీనిని 2047 నాటికి సాకారం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని ప్రణాళికలు పథకాలు అమలు పరిచిన ప్రజల భాగస్వామ్యం లేకుండా ఫలితం ఉండదు . కనుక పన్నులు చెల్లించడం సేవాభావంతో పనిచేయడం విద్య ఆరోగ్యం శుభ్రత హరిత వాతావరణం పట్ల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం కలిగి ఉండటం ప్రజల ప్రధాన కర్తవ్యంగా ఉండాలి . ఏక్ పేడ్ మా కే నామ్ లో తల్లి పేరుతో ఒక వ్యక్తి %-% ఒక చెట్టు నాటటం , నీటి ఆహార వృధాను అరికట్టడం , ప్లాస్టిక్ బాటిల్స్ వినియోగం తగ్గించడం సౌరవిద్యుత్ వాడకంను ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంను పెంచడం త్రీ అర్స్ సూత్రంను పాటించడం వంటి పర్యావరణక్రమశిక్షణ గల చర్యలను ప్రతి పౌరుడు పాటించాలి . వికసిత్ భారత్ లక్ష్యంగా నూతనకల్పనలు సృజనాత్మకత సమస్యపరిష్కార సామర్థ్యాలను మరియు పర్యావరణ అవగాహనను పెంపొందించేందుకు ఉద్దేశించబడిన ఇన్స్ పైర్ , బాలల విజ్ఞాన ప్రదర్శిని విజ్ఞాన్ మంతన్ ఎకోక్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ , స్టెమ్ ప్రోగ్రాం వికసిత్ భారత్ బిల్డ్ థాన్-2025 కార్యక్రమాలలో విద్యార్థులు విరివిగా పాల్గొనాలి . గ్రామం నుండి దేశ స్థాయి వరకు ప్రజలందరిలో పర్యావరణఅనుకూల ప్రవర్తన పెంపొందే కార్యక్రమాలు చేపట్టాలి . పాఠశాల స్థాయి నుండి పర్యావరణ విద్యను తప్పనిసరి చేయాలి . స్వాతంత్ర్య సమరయోధులు స్వేచ్ఛ కోసం పోరాడినట్లే మనం సుస్థిర పర్యావరణ అభివృద్ధి కోసం కృషి చేయాలి . అప్పుడే మనదేశం సాంస్కృతిక విద్యాసాంకేతిక పర్యావరణ సమతుల్య అభివృద్ధికి ప్రతీకగా ఉంటుంది . పచ్చఅభివృద్ధి సాంకేతికపురోగతి ప్రజలభాగస్వామ్యం కలిస్తే మనదేశం ప్రపంచంలో పర్యావరణ వికసితభారత్ గా నిలుస్తుంది .

**వ్యాస రచయిత : డాక్టర్ భారత రవీందర్ ( 9912536316 )**

# సెయింట్ గ్యాప్రియల్ స్కూల్లో

● ఘనంగా భగవాన్ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ నవంబర్ 22 (నగరనిజం న్యూస్ )నల్లకుంట లోని సెయింట్ గ్యాప్రియల్ స్కూల్లో భగవాన్ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విశ్వ ప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా తనకు చేతనేనంత ఇతరులకు సహకారాలు అందించాలని ఇతరులను బాధ పెట్టవద్దని జీవ హింస చేయవద్దని సత్యసాయి చెప్పిన వాక్కులను ఈ సందర్భంగా గుర్తు చేశారు.సత్యసాయిబాబ బోధనలు లక్షల మందికి మార్గంచూపాయన్నారు. అనంతరం విద్యార్థులందరూ కలిసి సత్యసాయి సూచనలు కలిగిన పేకార్డులు పట్టుకొని ఊరేగింపు జరిపారు.**

# స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారు




● 50 శాతం మించకుండా రిజర్వేషన్లు కల్పించేలా మార్గదర్శకాలను జారీ

● ఆర్టికల్ 244 ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్లను అమలు

హైదరాబాద్ నవంబర్ 22 (నగరనిజం న్యూస్ )స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల విధివిధానాలను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 50 శాతం మించకుండా రిజర్వేషన్లు కల్పించేలా మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మేరకు శనివారం జీవోను విడుదల చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లను ఎలా అమలులోకి తీసుకురావాలో స్పష్టమైన ప్రక్రియను వివరించింది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్లను అమలు చేయనున్నట్లు జీవోలో పేర్కొంది. ఇక మహిళలకు 50 శాతం వరకు రిజర్వేషన్లకు కల్పించాలని నిర్ణయించింది. ఈ రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ సహా అన్ని కేటగిరీల్లో సమానంగా అమలు చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. గత (2019) ఎన్నికల్లో ఏ కేటగిరీకి రిజర్వేషన్లు కేటాయించారో , వాటిని పరిగణనలోకి తీసుకుని తాజా రొటేషన్ ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేసింది. ఇక వార్డు మెంబర్లకు 2024 కుల సర్వే ఆధారంగా, సర్పంచులకు 2011 సెన్సస్ ఆధారంగా( బీసీ సర్పంచ్ అభ్యర్థులకు 2024 కుల సర్వే) రిజర్వేషన్లు కల్పించింది.

# వృద్ధుని అంత్యక్రియలకు వెస్సో సహాయం




హైదరాబాద్ నవంబర్ 22 (నగరనిజం న్యూస్ ) నిజాంపేట్ నివాసి అయిన తాళాబత్తుల కన్నయ్యా చారి (71) ఒక ఫౌండ్రీ లో సహాయకుడిగా చిరు జీతానికి పనిచేసేవారు. వయసు మీద పడి, కొద్ది సంవత్సరాల క్రితం ఆయన తన ఉద్యోగం మానివేసినప్పటికీ, అవివాహితుడు మరియు స్వర్ణకారుడు అయిన తన ఏకైక కుమారుడు సతీష్ కుమార్(40) కొద్ది సంవత్సరముల క్రితం పక్షవాతానికి గురైన కారణంగా, కుటుంబం గడవడానికి, కన్నయ్య చారి మరల తన పని లో చేరవలసి వచ్చింది! కొద్ది రోజులుగా అస్వస్థులైన కన్నయ్య చారి, ఇటీవల శివైక్యం చెందారు. పెళ్లయిన వారి ఇద్దరు కుమార్తెల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రం! సహాయం లేకుండా తండ్రి అంత్యక్రియలు కష్టంగా భావించిన సతీష్ కుమార్ సహాయం కోరగా వెస్సో ట్రస్టీలు స్పందించి, గౌరవ దాతల సహకారంతో సతీష్ కుమార్ కు పదివేల రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ, తీవ్ర ఆర్థిక సమస్యలతో జీవన పోరాటం చేస్తున్న కుటుంబంలో వృద్ధుని అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన 37 మంది మావోయిస్టులు



హైదరాబాద్ నవంబర్ 22 (నగరనిజం న్యూస్ ): తెలంగాణ పోలీసుల ఎదుట అజ్ఞాతంలో ఉన్న 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డిజిపి శివధర్ రెడ్డి లొంగిపోయిన మావోలను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు, ముగ్గురు డివిజినల్ కమిటీ సభ్యులు, 9 మంది ఏరియా కమిటీ సభ్యులు ఉన్నట్లు డిజిపి తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్, అప్పాస్ నారాయణ అలియాస్ రమేశ్, సోమ్దా అలియాస్ ఎర్ర లొంగిపోయిన వారిలో ఉన్నట్లు పేర్కొన్నారు. మిగితా మావోయిస్టులు అందరూ ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. ఖమ్మం డివిజినల్ కమిటీకి చెందిన వారు 9 ఉన్నారని, దక్షిణ బస్తర్ కమిటీకి చెందిన వారు 22 మంది ఉన్నారని అన్నారు. లొంగిపోయిన ఆజాద్‌పై, అప్పాస్ నారాయణపై తలో రూ.20 లక్షల రికార్డు ఉందని.. అది వాళ్లకే అందజేస్తామని స్పష్టం చేశారు. లొంగిపోయిన అందరిపై కలిపి రూ.1.41 కోట్ల రివార్డు ఉందని తెలిపారు.

# ఆదివాసీల భూములను స్వాధీనం చేసుకోడానికే కగార్" పేరుతో ఎన్కౌంటర్లు

● రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు దుర్గం సైదులు



సూర్యాపేట నవంబర్ 22 (నగరనిజం న్యూస్ )భారత విప్లవోద్యమంనేత కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభలు ఆంధ్ర. తెలంగాణ. ఉమ్మడి రాష్ట్రాలలో సభలు సమావేశాలు జరపాలని కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో రామనర్సయ్య నగర్ లో రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు దుర్గం సైదులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. నవంబర్ మాసంలో అనేకమంది విప్లవోద్యమ నేతలు కామ్రేడ్ రామ నర్సయ్య. జెసిఎస్ ప్రసాద్ .బూటకపు ఎన్కౌంటర్లో మరణించడం జరిగింది. భూమి బుక్తి విముక్తి కొరకు గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాన్నీ ముందుకు తీసుకువెళ్లాలని వక్తలు మాట్లాడారు. నవంబర్ 22 ఇదే రోజున శ్రీకాకుళం గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో ఎందరో అమరులైనారు. అతివాదన్నీ మితవాదాన్ని ఓడించి సరియైనటువంటి పంథా గోదావరి లోయ రైతాంగ ప్రతిఘటన పోరాటమే శరణ్యమని కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి ఆచరణలో నిరూపించారు. దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మనువాదం. హిందూ ఫాసిజం పేరుమీద అనేక విధ్వంసాలు సృష్టిస్తున్నది. “కగార్” పేరు మీద అనేక ఎన్కౌంటర్లను చేస్తూ ఆదివాసీల భూములను స్వాధీనం చేసుకోవాలనీ బహుళ జాతి కంపెనీలకు. ఆదాని .అంబానీలకు. దారాదత్తం చేసే యోచనలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది. గిరిజన మరియు ఆదివాసిలను .అనేక హింసలు పెడుతున్న పరిస్థితి దేశంలో కొనసాగుతుంది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ హెడ్మాను పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపడాన్ని సిపిఐ %జూ×(మీూ%) చంద్ర పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. బూటకపు ఎన్కౌంటర్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తుంది. ఇప్పటివరకు జరిగిన ఎన్కౌంటర్లు అన్నింటినీ కూడా ప్రభుత్వ హత్యలుగా పరిగణిస్తూ సెట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం . పోలీసుల చేతిలో ఉన్న మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నాయకులను వెంటనే కోర్టులో హాజరు పరచాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి కామ్రేడ్ బుద్ధ సత్యనారాయణ గారు. రాష్ట్ర రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు గారు. పిఓడబ్ల్యూ స్త్రీ(విముక్తి) తెలంగాణ ఆంధ్ర రాష్ట్ర కన్వీనర్ వెలుగు వనితక్క. ప్రసంగించారు. ఈ సమావేశంలో సుధాకర్ పద్మ యామిని. వెంకన్న దేవమ్మ సీత తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం
23 ఆదివారం,నవంబర్,2025

# వందేమాతర గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి శక్తిగా నిలిచింది

**• బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీనరసయ్య**





షాద్ నగర్ ప్రతినిధి నవంబర్ 22 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీలో గల గవర్నమెంట్ స్కూల్లో మున్సిపాలిటీ అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీనరసయ్య షాద్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ అందే బాబాయ్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్,మహబూబ్నగర్ బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ అమడపురం నరసింహ గౌడ్,మాజీ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజ్ చారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ..ఇది కేవలం ఒక గీతం కాదని, ఇది భారత మాత గౌరవానికి ప్రతీక! అని అన్నారు.ఇది మన స్వాతంత్ర్య పోరాట యోధుల రక్తంలో ఉత్సాహం నింపిన శక్తి! అని అన్నారు.బంకిమ్ చంద్ర చటర్జీ వందేమాతరం గీతాన్ని రాసి, స్వాతంత్ర్య సమరంలో మన యోధులకు ప్రేరణనిచ్చారని అన్నారు.భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్, వీర సావర్కర్ వంటి మహనీయులు "వందే మాతరం" నినాదంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించారని అన్నారు.కానీ ఈ రోజుల్లో కొంతమంది వందేమాతర గీతాన్ని ద్వేషిస్తున్నారని, ఈ గీతం అన్ని మతాల వాళ్ళను కలుపుకుంటూ పోతుందని అన్నారు. వందేమాతరం గీతాన్ని ప్రేరణ గా తీసుకొని వికసిత్ భారత్ లక్ష్యంగా నేటి యువతరం ముందు కొనసాగాలని అన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యవర్గ సభ్యులు బావండ్ల మాణిక్యం,బిజెపి సీనియర్ నాయకులు తుప్పర గణేష్,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్,ఉపాధ్యక్షులు వడ్ల ప్రభాకర్ ,కార్యదర్శి శివ,బిజెపి సీనియర్ నాయకులు వేణుగోపాల్ చారి,శ్రీశైలమప్ప,తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలోని ఇండోర్ స్టేడియం -జిమ్‌ను ప్రారంభానికి ముఖ్య అతిథులుగా

**• రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 22(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా క్రీడలు మరియు యువజన శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శనివారం నాడు నిర్వహించిన యువజన ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దాంతో పాటుగా జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం మరియు జిమ్ కు నూతన రూపును అందిస్తూ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రూ.16 లక్షల తన నిధులతో అభివృద్ధి చేయించగా.. మంత్రి వాకిటి శ్రీహరి ప్రధాన అతిథిగా హాజరై ప్రారంభించిన చేసి స్టేడియం, జిమ్ ను ప్రజలకు అంకితం చేశారు. కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరితో పాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, యువత, విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకున్నా, పరిపూర్ణంగా దానిపై ధ్యాస పెట్టి, దాన్నే దైవంగా భావించి కసిగా లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. క్రీడల్లో రాణించాలంటే మీరు ఎంచుకున్న ఆటను దైవంగా మార్చుకోవాలని తెలిపారు. లక్ష్యం సాధించేవరకు ప్రపంచం వైపు మీరు చూడకండి, మీరు మీ లక్ష్యాన్ని సాధించిన తర్వాత ప్రపంచం మీ వైపు చూస్తుంది అని తెలిపారు. ఆటలు రాకపోతే చదువుపై ధ్యాస పెట్టండి, చదువు రాకపోతే ఇంకో రంగం మీకు నచ్చిన రంగంపై దృష్టి పెట్టండి, అంతేకానీ ఏది సగం సగం దృష్టి సారించకండి అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి లోనే చదువుకొని ఇదే మైదానంలో ఆటలు ఆడుకున్నారన్నారు. ఇక్కడ ఆటలు ఆడుకుని సీఎం అయిన వ్యక్తి నేడు రాష్ట్రానికి కొత్త స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దాలని శ్రమిస్తున్నారన్నారు. ఈ రోజుల్లో మీకు ఆటలాడుకోవడానికి ప్రోత్సాహం ఉంది మా రోజుల్లో మేము ఆడుకుంటామంటే మా తల్లిదండ్రులు ఆడుకోనించే వాళ్ళు కాదు అని తెలిపారు. కాబట్టి మీకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈరోజు క్రీడల్లో రాణించిన సిరాజ్ వంటి క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం డిఎస్పి వంటి ఉద్యోగాలతో గౌరవిస్తుందని తెలిపారు. యువత మత్తు వదిలి మైదానాలకి చేరుకోవాలని స్వామి వివేకానందుని మాటలని అందరూ పాటించాలన్నారు. జిల్లాలో యువతకు క్రీడల కోసం జిల్లా కలెక్టర్ ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నారు, ఇవన్నీ సౌకర్యాలు కల్పిస్తున్న కారణంగా విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వనపర్తి పేరును అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. వనపర్తి జిల్లాకు అన్ని ఆధునిక హంగులతో కూడిన రూ. 8 కోట్ల వ్యయంతో స్విమ్మింగ్ ఫుల్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ పాఠశాల, క్రికెట్ మైదానం కూడా మంజూరు చేసేందుకు కృషి చేస్తామని విద్యార్థులు కూడా అందుకు తగ్గట్టు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు జిల్లా యువజన ఉత్సవాలు వేదికగా నిలుస్తాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. సంస్కృతిని కాపాడడానికి గ్రామీణ జానపదాలను వెలుగులోకి తీసుకురావడానికి యువజన ఉత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. వనపర్తి గతంలో నారాయణదాసు వంటి క్రీడాకారులతో క్రీడలకు నిలయంగా ఉండిందని తెలిపారు. ఇక్కడ హాకీ అకాడమీ ఇక్కడ నెలకొల్పడం జరిగిందని అన్నారు. వనపర్తి హాకీ అకాడమీకి మెరుగైన వసతులు కల్పించాలని మంత్రికి తెలియజేశారు. అదేవిధంగా పెబ్బేర్ లో ఫుట్బాల్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ వనపర్తికి క్రీడలపర్తిగా కూడా పేరు ఉందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదే మైదానంలో ఆడుకొని ఈరోజు రాష్ట్ర స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చారన్నారు. మన నియోజకవర్గానికి సంబంధించి విద్యార్థులు క్రీడల్లో రాణించడానికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని, ఎవరికి ఏ విధమైన సాయం కావాలన్నా మంత్రి వాకిటి శ్రీహరి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి ముందుంటారని అన్నారు. వనపర్తి నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్ తో పాటు, క్రికెట్ మైదానం, వాకింగ్ ట్రాక్ మంజూరు చేయవలసిందిగా మంత్రికి వినతి చేశారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ మీరు కోరుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు క్రమశిక్షణ చాలా ముఖ్యమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను వారికి నచ్చిన క్రీడాల్లో ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ఈ రోజుల్లో పిల్లలు చాలా సున్నితంగా మారుతున్నారని, క్రీడలతోనే ధృడత్వం వస్తుందని చెప్పారు. కలెక్టర్ తన నిధులతో క్రీడల కోసం ఎన్నో సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారని అన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వనపర్తికి రూ. 2.5 కోట్లతో జిమ్ సహా మరిన్ని సదుపాయాలను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యువజన ఉత్సవాల్లో భాగంగా పలు అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథితో పాటు, ఇతర అతిథులకు జిల్లా క్రీడా శాఖ తరఫున జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వుడెన్ షటిల్ కోర్టు ప్రారంభించిన అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కొద్దిసేపు షటిల్ ఆడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్ రంజిత్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేద వైశ్యుడుకు ఆర్థిక సాయం

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బృందం**



కల్వకుర్తి : నగర నిజం నవంబర్ 22 నియోజకవర్గం, కల్వకుర్తి మండలం లోని, పంజుగుల గ్రామానికి చెందిన నిరుపేద వైశ్యులు పోల శ్రీనివాసులు తండ్రి ముత్యాలు అకారణంగా శనివారం నాడు మృతి చెందారు.ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అంతక్రియలకు తక్షణ ఆర్థిక సహాయం 11,000/- వేల రూపాయలను అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో దారమోని గణేష్,మాజీ వార్డు సభ్యులు ఖాజా, మాజీ కో ఆప్షన్ సభ్యులు యెలిసా, కొండల్ రెడ్డి,పోల మల్లీశ్వర్, కృష్ణమా చారి,సలీం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యం

**• తాండూరు బుయ్యని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 22::మహిళా సాధికారతే లక్ష్యమని వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు "ఇందిరమ్మ చీరలను" ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసారు. అనంతరం కోట్ పల్లి మండలానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు రూ.11,01,276 లు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిదులు, డిపిఎం శేఖర్, ఏపిఎం శివయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పావని, కార్యదర్శి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేఘ రెడ్డి




వనపర్తి జిల్లా నగర నిజం నవంబర్ 22(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజ్) వనపర్తి పట్టణంలోని శనివారం నాడు పుట్టినరోజు వేడుకకు హాజరైన తూడి మేఘారెడ్డి శనివారం నాడు చిట్యాల శివారులోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చిన్నారి హవీష సాయి మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ పాకనాటి కృష్ణయ్య ఆహ్వానం మేరకు మనవరాలు మొదటి పుట్టిన రోజును ప్రత్యేక నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు పిల్లల ముఖ్యమైన రోజులను ఈ విధంగా నిర్వహించుకోవడం వారి జీవితంలో గుర్తుండిపోతాయి అన్నారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, లక్కాకుల సతీష్, మంచి కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన చీరలతో ఆడపడుచులకు గౌరవం

**• లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**• ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 22:::నాణ్యమైన చీరలతో ఆడపడుచులకు గౌరవమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండల కేంద్రంలో మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ.31,03,596లు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు "ఇందిరమ్మ చీరలను" పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, డీపిఎం శేఖర్, ఏపిఎం శ్రీనివాస్, యాలాల మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జి.వనమాల, కార్యదర్శి కమల, కోశాధికారి నవనీత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యాలాల మండల నూతన ఎంపీడీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన నాగసాయి శ్రీనిజను



**• ఘనంగా సన్మానించి స్వాగతం పలికిన యాలాల మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు**

నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 22 :వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండల్ నూతన మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ నాగసాయి శ్రీనిజ గారికి యాలాల్ మండల్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వాగతించడం జరిగింది.ఈ కార్యక్రమంలోకైలా రాఘావేందర్ రెడ్డి, యూ. వీరేశం, ప్రశాంత్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు..

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**• మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 22:::మహిళలను కోటీశ్వరులను చేయడమేకాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.శనివారం తాండూర్ మండల ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, డిపిఎం శేఖర్, ఏపిఎం బాలయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్

• ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 22::పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.బషీరాబాద్ మండల కేంద్రంలో మండలానికి చెందిన 63 మంది లబ్ధిదారులకు రూ.63,07,308లు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే స్థానిక నాయకులు అధికారులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు "ఇందిర మ్మ చీరలను" ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మం లో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, డిపిఎం శేఖర్, ఎపిఎం పద్మారావు, మండల మహిళాసమాఖ్య అధ్యక్షురాలు జానకి, కార్యదర్శి స్వాతి, కోశాధికారి సంపూర్ణ, విఓఏలు, సిసిలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని పరామర్శించిన

• వికారాబాద్ జిల్లా బీజేపీ కమిటీ





నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 22::: చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశేవేశ్వర్ రెడ్డిని హైదరాబాద్ లోని అయన నివాసంలో వికారాబాద్ జిల్లా బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది..ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల కన్వీనర్ బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి త్వరగా ఆరోగ్యాంగా కోలుకొని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి చేయడానికి, ప్రజల సేవ కోసం రావాలి అని కార్తీకమాసం సందర్బంగా ఆలయాలలో పూజలు నిర్వహించమని అన్నారు.అదేవిధంగా వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి, పార్టీ కీ పూర్వ వైభవం తేవాలని కోరుకుంటున్నామని ఈ సందర్బంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద్ రెడ్డి, జిల్లా ఎన్నికల ఇంచార్జి బాలేశ్వర్ గుప్తా, వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు డా. రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలి శివకుమార్, పరిగి నియోజకవర్గం యువ నాయకుడు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పటేల్ విజయ్ కుమార్, పెంటయ్య గుప్తా.. మాదవి,జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, .. జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్, యువ నాయకుడు కుర్వ జగదీష్, జీఎస్టీ కన్వీనర్, ఆంజనేయులు, కోటిపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు. కృష్ణ.. సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్, ప్యాట శంకర్, జిల్లా కమిటీ, జిల్లాలోని అన్ని మండల కార్యకర్తలు నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# వైష్ణవి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




కూకట్పల్లి నవంబర్ 22,(నగర నిజం ప్రతినిధి) :జగద్గిరిగుట్టలోని వైష్ణవి టెక్నో పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రి లు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషాలు ముఖ్యఅతిథిలు గా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# యాలాల మండల కాంగ్రెస్‌లో సీనియర్లకు దక్కని గౌరవం

• అసంతృప్తి వ్యక్తం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు





నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 22:: వికారాబాద్ జిల్లా యాలాల్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు "ఇందిరమ్మ చీరలను" పంపిణీ చేశారు. అయితే ఈ కార్యక్రమానికి విచ్చేసిన యాలాల మండలం కమాల్పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బస్వరాజ్, యాలాల్ గ్రామ కమిటీ అధ్యక్షులు నాగయ్య, మరో సీనియర్ నాయకులు వీరేశం, తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు ఖాసీం, శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సీనియర్లను సభా వేదిక పైకి పిలవకపోవడంతో నాయకులు బస్వరాజ్, నాగయ్య, వీరేశం, డైరెక్టర్లు చెట్టు కిందనే కూర్చున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నైనా.. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా.. తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో చూడాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా గజ్జల సత్యరాజ్ గౌడ్ నియామకం



హైదరాబాద్, నవంబర్ 22, (నగర నిజం): అభినందన గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో గజ్జల సత్యరాజ్ గౌడ్‌ను రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా సత్యరాజ్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే రాష్ట్ర కమిటీలో పలు ప్రముఖులకు పదవులు కల్పిస్తూ కమిటిని విస్తరించారు. ఈ సందర్భంగా గజ్జల సత్యరాజ్ గౌడ్ మాట్లాడుతూ…"నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కోఆర్డినేటర్ పదవిని ఇవ్వడం పట్ల బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం జేఏసీ ఇచ్చే ప్రతి పిలుపునూ కచ్చితంగా పాటిస్తూ, ఉద్యమాన్ని విజయవంతం చేసే దిశగా కృషి చేస్తాను. బీసీలను ఏకం చేసే దిశగా, 42% రిజర్వేషన్ల గురించి ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు చేపడతాం," అన్నారు. అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు కూడా సిద్ధమని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టే వరకు పోరాటం కొనసాగుతుందని సత్యరాజ్ గౌడ్ స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# యాలాల మండల నూతన ఎంపీడీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన నాగసాయి శ్రీనిజ



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 22:::వికారాబాద్ జిల్లా యాలాల మండల్ నూతన ఎంపీడీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన నాగసాయి శ్రీనిజ. గతంలో ఎంపీడీఓగా విధులు నిర్వహించిన పుష్పలీల స్థానంలో నాగసాయి శ్రీనిజ ఎంపీడీఓగా బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా యాలాల మండల ఎంపీడీఓ మాట్లాడుతూ ఎలాంటి ప్రజా సమస్యలైన, గ్రామ స్థాయికాని, మండల స్థాయి సమస్యలైన కాని పరిష్కరిస్తానని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# రిటైర్డ్ టీచర్ నర్సిరెడ్డిని పరామర్శించిన

• ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి



**నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 22:::గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రిటైర్డ్ టీచర్ నర్సిరెడ్డి గారి విషయాన్ని తెలుసుకున్న ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి శనివారం రోజు ఉదయం తాండూర్ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లడం ఆరోగ్య పరిస్థితి గురించి మాట్లాడి ధైర్యం చెప్పడం జరిగింది.**

# బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని కలిసిన అప్పూ (నయూం)

• పార్టీతో పాటు ప్రజల కోసం పనిచేయండి

• శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు





నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 22::: కాంగ్రెస్ పార్టీ బలో పేతంతో పాటు ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని తాండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ పార్టీని వీడి ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనీయర్ నాయకులు అప్పూ(నయూం) తన అనుచరులతో కలిసి బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి.. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేయాలన్నారు.పార్టీ బలో పేతానికి పాటుపడాలన్నారు. అనంతరం అప్పూ(నయూం) మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరడం సొంతగూటికి చేరుకున్నట్లుగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వంలో శ్రీనివాస్ రెడ్డితో కలిసి పార్టీ కోసం పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, హరిహర గౌడ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నారా లోకేష్, వంశీ, అబుబకార్, బాల్రాజ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కూకట్పల్లి జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించాలి

• తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి

• దుదిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసిన కూకట్పల్లి

**ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాగన్న**



కూకట్పల్లి నవంబర్ 22,(నగర నిజం ప్రతినిధి) : కూకట్పల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దూదిల్ల శ్రీధర్ బాబుకి వినతి పత్రం అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న తోపాటు సభ్యులు కాసాని రంజిత్ కుమార్ ముదిరాజ్, జాయింట్ సెక్రెటరీ సుజాత, సభ్యులు శైలజ, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండి సూచిక హెచ్చరిక బోర్డు మాయం

### అధికారులు స్పందిస్తూ వెంటనే హెచ్చరిక బోర్డుని నాటాలని విజ్ఞప్తి

### సర్వే నెంబర్ 116..117 హెచ్ ఎం డి ఏ స్థలం కబ్జా - జవహర్ నగర్ వాసులు








నగర నిజం, జవహర్ నగర్, నవంబర్ 22:జవహర్ నగర్ పరిధిలోని సర్వే నెంబర్ 116..117లో ఉన్న హెచ్ ఎం డి ఏ ప్రభుత్వ స్థలం పై అక్రమ కబ్జాలు జరుగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన ఈ భూమిని కొంతమంది ఆక్రమిదారులు రాత్రికి రాత్రే సరిహద్దులు వేసుకుంటూ నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.సంబంధిత శాఖలకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటికీ చర్యలు లేకపోవడం ప్రజల్లో అసహనం పెంచుతోంది. ప్రజలు ప్రశ్నిస్తూ ప్రభుత్వ భూముల రక్షణపై అధికారులు చూపాల్సిన శ్రద్ధ ఎందుకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ప్రజల విజ్ఞప్తి ఏమనగా ఈ సర్వే నెంబర్ 116..117 హెచ్ ఎం డి ఏ స్థలం పై జరుగుతున్న అక్రమ కబ్జాలను వెంటనే ఆపి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడే ఈ విలువైన స్థలాన్ని కాపాడే బాధ్యత అధికారులదేనని, తక్షణంగా స్పందించి రక్షణ చర్యలు ప్రారంభించాలని సమూహంగా డిమాండ్ చేస్తున్నారు.

# అధికారుల స్పందన లేకుంటే పెద్ద స్థాయి పోరాటానికి సిద్ధంగా ఉన్నాము.. స్థానికులు

## సర్వే నెంబర్ 810.825. గల ప్రభుత్వ.భూమి కబ్జా





నగర నిజం, జవహర్ నగర్, నవంబర్ 22:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వెనుక ఉన్న సర్వే నెంబర్ 810. 825.ప్రభుత్వ భూమిపై భారీ స్థాయిలో కబ్జా జరుగుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ భూమిని కాగితాలపై లేఔట్లు వేస్తూ 80 గజాలు 100 గజాలుగా విభజించి అమాయక పేద ప్రజలకు అమ్ముతూ కోట్లు దండుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజలు చెబుతుండగా రెవిన్యూ అధికారులు ఈ జరుగుతున్న అక్రమాలపై కన్నెత్తి చూడకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. ఇంత పెద్ద స్థాయి మోసాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్టపరమైన చర్యలు వెంటనే ప్రారంభించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.ఇప్పటికైనా సర్వే నెంబర్ 810. 825.ప్రభుత్వ భూములను తిరిగి రాబట్టి రక్షణ చర్యలు తీసుకోవాలని రెవిన్యూ బోర్డు తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమాలు అధికారులకు లంచాలు ముట్టాయి అనిపించేలా ఉన్నప్పటికీ నిజాయితీ ఉన్న అధికారులైతే వెంటనే స్పందించి అక్రమాలను అడ్డుకోవాలని ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.ప్రజల సమస్యలపై స్పందించడం అధికారుల బాధ్యత అయితే ఇప్పటికీ చర్యలు లేకపోవడం ప్రజల్లో నిరాశకు గురిచేస్తోంది. రెవిన్యూ అధికారులు కనీసం ఇప్పుడు అయినా స్పందించాలని జవహర్ నగర్ ప్రజలు కోరుతున్నారు.

# శంషాబాద్‌లో ఎంజి షోరూం...

## తొలి కారు కొనుగోలు చేసిన గంధం రవీందర్ ముదిరాజ్

### రవీందర్ ముదిరాజ్‌కు కారు తాళాలు అందజేసి సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్,నవంబర్ 22(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో ఎంజి కారు షోరూం అందుబాటులోకి వచ్చింది. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శనివారం నాడు షో రూమ్ ను లాంఛనంగా ప్రారంభించారు. శంషాబాద్ లో ఎంజి షోరూం ప్రారంభం కాగానే తొలి కస్టమర్ గా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన శ్రీ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గంధం రవీందర్ ముదిరాజ్ కారు కొనుగోలు చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా కారు తాళాలను గంధం రవీందర్ ముదిరాజ్ కు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా గంధం రవీందర్ ముదిరాజ్ ను కారులో కూర్చోబెట్టుకొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కారును డ్రైవ్ చేశారు. అనంతరం ఎంజి షోరూమ్ లో తొలి కారు కొనుగోలు చేసిన గంధం రవీందర్ ముదిరాజ్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందిస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. మరోవైపు తొలికారు కొనుగోలు చేసిన గంధం రవీందర్ ముదిరాజ్ ను కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తా, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తో పాటు శంషాబాద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ అభినందించారు.

# మా భూమిని కబ్జా నుండి విడిపించండి

### తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బాధితులు





వలిగొండ నవంబర్ 22 ( నగర నిజం )మండలంలోని అరూరు గ్రామంలో చిట్టేడి సుమలతకు సంబంధించినసర్వేనెంబర్ 708 బై ఆవన్జిప్రభుత్వ భూమి అసైన్మెంట్‌గల భూమి నా పేరు మీద పట్టాగలిగి ఉన్నాను కానీ గత కొద్ది సంవత్సరాల నుండి అదే గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకుడు చిట్టేడి  సి.ఎన్.రెడ్డి మా భూమి మీదికి రాకుండా కబ్జా చేసిబెదిరిస్తున్నారని దయచేసి ఉన్నతాధికారులు స్పందించి సర్వే చేసి మా భూమిని మాకు ఇప్పించాలని చిట్టేడి సుమలత ప్రతాపరెడ్డి  బోగారం మంజుల కిష్టయ్య అన్నారు శనివారం తహసిల్దార్ దశరథకుకు వినతి పత్రం అందజేశారు.

# ధర్మారెడ్డి కాలువ పనులను ఎప్పుడూ ప్రారంభిస్తారో ప్రకటించాలి...



వలిగొండ నవంబర్ 22( నగర నిజం)  రైతులు అయోమయానికి గురికాకుండా  గ్రామసభలు నిర్వహించాలి...సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి ధర్మారెడ్డి పల్లి కాలువ మరమత్తు పనులను చేపడతామని గత 25 రోజుల క్రితం కాలువలోకి నీళ్లు రాకుండా అడ్డుకట్ట వేసిన అధికారులు నేటికీ పనులు ప్రారంభించకపోవడం ఎందుకో  అధికారులు వెంటనే ప్రకటన చేయాలని కాలవ పనులు ప్రారంభం చేస్తారా??లేక నీటిని వదులుతారా సమాధానం చెప్పాలని రైతులు అయోమయానికి గురికాకుండా గ్రామసభలు నిర్వహించి  ప్రభుత్వ అధికారుల నుండి స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు  శనివారం రోజున సంగం గ్రామ శివారులో ధర్మారెడ్డి పెల్లి కాలువ కత్వ వద్ద అడ్డంగా వేసిన కట్టను సిపిఎం నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని కాలువలోకి నీళ్లు రాకుండా అడ్డుకట్ట వేసి 25 రోజులు గడుస్తున్న నేటికీ పనులను ప్రారంభించకపోవడం వల్ల కాలువలో నీరు వస్తుందని భావనతో రైతులు నార్లు పోసుకుంటున్నారని కొంతమంది రైతులు నీరు రాదని పేరుతో లక్షలు వెచ్చించి బోర్లు వేస్తున్నారని ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే  వెంటనే స్పందించి దీనిపై స్పష్టమైన ప్రకటన చేసి రైతులను అయోమయానికి గురికాకుండా వెంటనే ధర్మారెడ్డిపల్లి కాలువ పరిధిలో ఉన్న గ్రామాల గ్రామసభలు నిర్వహించి స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు ఒకవేళ కాల్వ పనులు ప్రారంభం చేస్తే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు వీలుగా రైతులను సంసిద్ధం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, గూడూరు బుచ్చిరెడ్డి,అంగిటి దేవేందర్ రెడ్డి, వేముల నాగరాజు, రైతులు చింతాకుల నాగరాజు,కొలను రామిరెడ్డి, కాసుల లక్ష్మయ్య,గంగాపురం లింగస్వామి,జక్కుల వెంకటేశం,సుర్కంటి రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హయత్‌నగర్ 1 డిపో ఉద్యోగులు



హయత్నగర్, 23 నవంబర్, (నగర నిజం) :హయత్నగర్ 1 డిపోలో పనిచేసిన డ్రైవర్ ఎన్.ఎస్. చారి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి డిపో ఉద్యోగులు మానవత్వం చాటుకున్నారు. ఉద్యోగుల తరఫున చారి కుటుంబానికి ఒక్క లక్ష పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ విజయ్ మాట్లాడుతూ గత కొంతకాలంగా చారి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ జీవన్మరణాలతో పోరాడినప్పటికీ గత నెలలో అనారోగ్యం తీవ్రతరం కావడంతో ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. అతనికి ఇద్దరు వివాహం కాని కుమార్తెలు ఉన్నారని, వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని డిపో ఉద్యోగులందరి సహకారంతో సహాయం అందించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, శ్రీనివాస్, మైస. నరేష్, మైపాల్, సతీష్, వెంకటయ్య, వెంకటేష్, ఉదయశ్రీ, కరుణ, ఎం.ఎస్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోకో అండర్ 14 విభాగంలో

## ప్రగతి స్కూల్ విద్యార్థిని శోభ ఘన విజయం




హయత్ నగర్, 22 నవంబర్, (నగర నిజం) :హయత్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 69 ఎస్‌జీఎఫ్ కోకో అండర్ 14 విభాగం ఫైనల్ పోటీలో ప్రగతి స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్. శోభ తన ప్రతిభను ప్రదర్శించి విజేతగా నిలిచింది. ప్రారంభం నుంచే అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించిన శోభ ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వకుండా పాయింట్లు సాధిస్తూ ముందంజలో నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో చూపించిన పట్టుదల, క్రీడాస్ఫూర్తి అందరి ప్రశంసలు అందుకుంది. శోభ విజయం పట్ల ప్రగతి స్కూల్‌లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రహ్మయ్య, వయసు ప్రిన్సిపల్ ఆంజనేయులు, కోచ్ ఎం. శంకర్ శోభను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా పాల్గొని విజేతగా నిలవాలని, క్రీడల్లో మరింత రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాగోల్ శ్రీ చైతన్యలో నాసా కిట్ల పంపిణీ

### విద్యార్థుల్లో శాస్త్రాసక్తి పెంపు లక్ష్యం- భవిష్యత్తు టెక్నాలజీ కోసం ప్రేరణ-దిల్‌సుఖ్‌నగర్ ఏజిఎం టి.సతీష్.



నాగోల్, 22 నవంబర్, (నగర నిజం) :నాగోల్‌లోని శ్రీ చైతన్య బ్రాంచ్‌లో శనివారం విద్యార్థిని విద్యార్థులకు నాసా కిట్లను ఘనంగా పంపిణీ చేశారు. చిన్నారుల్లో శాస్త్రాసక్తి పెంపొందించేందుకు భాగంగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఆర్.డి.ఓ శాస్త్రవేత్త పి. శ్రీనివాస్ విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అవగాహన పెంపుదల అత్యంత అవసరమని సూచించారు. నేటి ప్రపంచం సాంకేతికత ఆధారంగా ముందుకు దూసుకెళ్తోందని, విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన, పరిశోధన వైపు దృష్టి సారించాలని సూచించారు. దేశ అభివృద్ధికి కొత్త ఆవిష్కరణలు కీలకమని అన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృష్టిని పెంపొందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నాయని దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం టి. సతీష్ తెలిపారు. విద్యార్థులు ప్రపంచస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం టి.సతీష్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ రఘువంశీ, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ కామేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోదాదేవి,డీన్ చైతన్య ప్రైమరీ ఇంచార్జ్ సుధారాణి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సురేఖ పాల్గొన్నారు. విద్యార్థులు , అధ్యాపక బృందం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

NN NEWS
నగరనిజం

NN NEWS
నగర నిజం